క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి

నూతనకల్ : మండల కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సొడమ్మ జాతరలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు.

దరఖాస్తులు సమర్పించాలి

మద్దిరాల : రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి లబ్ధిదారులు ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులను సమర్పించాలని మండల పశువైద్యాధికారి అసిఫా మంగళవారం తెలిపారు. లబ్ధిదారులు కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్, ఆధారుకార్డు జీరాక్స్ కాపీలను పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని సూచించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సూర్యాపేట : ఉద్యమ కాలంలో కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఐతబోయిన రాంబాబు గౌడ్, పాల్వాయి జానయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో ఇళ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు బుక్క రాంబాబు, నాయకులు లింగాల సాయి, గట్టు అశోక్, పాలవరపు శ్రీనివాస్, తండ నాగేందర్, ఎరుకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు చేపట్టాలి

అర్వపల్లి : బొల్లంపల్లి స్టేజీ నుంచి పర్సాయపల్లి గ్రామం వరకు ఉన్న మెటల్ రోడ్డును బీటీగా మార్చడానికి నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేసాని రాహుల్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 3కి.మీ రోడ్డు బీటీకి ప్రభుత్వం రూ.3.80 కోట్లు మంజూరు చేసినందున సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జన్నపాల ఎల్లయ్యకు నివాళి



ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, తదితరులు

భానుపురి : ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్నపాల ఎల్లయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణానికి చెందిన ఎల్లయ్య 1996 నుంచి నేటి వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలకంగా పనిచేసి రాష్ట్రస్థాయి వరకు ఎదిగారు. అదే విధంగా సూర్యాపేట పట్టణ కౌన్సిలర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆయన మృతి పట్ల వివిధ సంఘాలు, పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బోడ శ్రీరాములు మాదిగ, పుట్టల మల్లేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, గార కనకయ్య, దాసరి వెంకన్న ఉన్నారు.

పుస్తకాల బహూకరణ



పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయానికి భారత రాజ్యాంగం పుస్తకాలను బహూకరించారు. వాటిని మంగళవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్, కార్యదర్శికి సన్మానం

మునగాల : ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికై అవార్డు పొందిన కోదండరామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దేవరకొండ రమేష్, కార్యదర్శి కవితను మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీఓ, వైస్ ఎంపీపీ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందేలా..

- గాజులమల్కాపురం, చీదెళ్ల గ్రామాల్లో పూర్తయిన పల్లె దవాఖానాలు
- ఒక్కో భవనం రూ. 13లక్షలతో నిర్మాణం



గాజులమల్కాపురంలోని పల్లె దవాఖాన భవనం

పెన్‌పహాడ్ : రాష్ట్రంలో ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. పల్లె ప్రాంతాల్లోని పేద ప్రజల కోసం మరింత మెరుగైన వైద్యం అందించేందుకు సరికొత్తగా పల్లె దవాఖానాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మండల పరిధిలోని చీదెళ్ల, గాజులమల్కాపురం గ్రామాల్లో అన్ని రకాల హంగులతో నిర్మించిన పల్లె దవాఖానాలు ప్రారంభానికి సిద్ధమయ్యాయి.

పెన్‌పహాడ్ మండలంలోని చీదెళ్ల, గాజులమల్కాపురంలో గ్రా మాల్లో ఒక్కో భవనానికి దాదాపు రూ. 13లక్షల వ్యయంతో అన్ని రకాల సౌకర్యాలతో ఈ పల్లె దవాఖానాల భవనాలు నిర్మించారు. వీటిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ దవాఖానల్లో ఒక డాక్టర్, ఒక స్టాఫ్‌నర్సు, ఒక ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ నిత్యం అందుబాటులో ఉంటారు. మందులు, రోగ నిర్ధారణ పరీక్షల కిట్లు, రోగులకు ఓపీ సేవలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పరీక్షలు, అత్యవసర టీకాలు, మందులు ఉచితంగా అందిస్తారు. ఇటీవల పల్లె దవాఖానల నిర్వహణకు అవసరమైన బల్లలు, కుర్చీలు, రిఫ్రిజిరేటర్, కంప్యూటర్, ఇతర ఫర్నిచర్ వంటివి ఏర్పాటు చేశారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షలు ఖర్చవుతున్న నేటి రోజుల్లో.. పల్లెల్లో నివసించే పేదలకు అత్యవసర పరిస్థితుల్లో ఈ పల్లె దవాఖానాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

వైద్య సేవలు అందుబాటులోకి..

పల్లె దవాఖానలను ఏర్పాటు చేయడం వల్ల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయి. సుదూర ప్రాంతాల్లోని ఆస్పత్రులకు వెళ్లకుండా పల్లె దవాఖానల ద్వారా స్థానికంగానే వైద్య సేవలు అందడంతో ప్రజల ఇబ్బందులు తొలుగుతాయి.

- బాదరబోయిన లలిత, గాజులమల్కాపురం

ప్రారంభానికి ఏర్పాట్లు చేశాం

మండలంలోని చీదెళ్ల, గాజులమల్కాపురం పల్లె దవాఖానల ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేశాం. త్వరలోనే మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా వాటిని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నాం. పల్లె దవాఖానల్లో అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

- స్రవంతి, మండల వైద్యాధికారి

నల్లబ్యాడ్జీలతో జేపీఎస్‌ల నిరసన

నాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ(జేపీఎస్)లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు కొమ్ము అరుణ్, శోభన్, వీరేందర్, భవాని, శ్రీను, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పెన్‌పహాడ్ : మండల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మాట్లాడారు. సమాజంలో మాతృమూర్తే ప్రధానమని అన్నారు. మాతృమూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 57రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలకు హాజరైన మహిళలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మండల కో ఆప్షన్ మెంబర్ రఫీ, బొల్లక బొబ్బయ్య, రవి, గోపి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



తిరుమలగిరి : కంటి వైద్యశిబిరం ప్రారంభిస్తున్న పొన్న రాజ్యలక్ష్మి, తదితరులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం కౌన్సిలర్ పొన్న రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, సీహెచ్ఓ బిచ్చునాయక్, కందుకూరి లక్ష్మయ్య, సందీప్ నేత, విఘ్నేష్, సునీల్, నరేష్, సుమంత్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ఇరుగు మనీషా మధూకర్, ఎంపీటీసీ చెరుకు ఇందిరలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఏడు రోజుల పాటు జరిగే కంటి వెలుగును గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దున్న విజయ్, కోడి రవికుమార్, గుంశావలి, ఏఎన్ఎం నిర్మల, ఆశ కార్యకర్త దాసరి అనిత, దాసరి అంజి, మండల యూత్ నాయకులు ఇరుగు మధూకర్, కోడి ఉదయ్, మండల ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపల్లి అశోక్‌గౌడ్, ఎంపీటీసీ చురకంటి జానమ్మ, మున్నా మల్లయ్య, తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : ముక్కుడుదేవులపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్



నూతనకల్ : కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేస్తున్న భక్తాళాపురం గ్రామస్తులు

పెన్‌పహాడ్ : రహదారిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ శేషగిరిరావుకు భక్తాళాపురం గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భక్తాళాపురం నుంచి నేలమర్రికి వెళ్లే ప్రభుత్వ రహదారిలో గ్రామానికి చెందిన దూదిపాల మల్లయ్య సుమారు 2గుంటల భూమిని ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటున్నాడని వారు తెలిపారు. దీంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో పాటు రైతులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని గ్రామాల రాకపోకలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వావిళ్ల రమేష్‌గౌడ్, ఋస్స రామయ్య, చింతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం



ఆత్మకూర్ (ఎస్) : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వీరారెడ్డి, తదితరులు



సూర్యాపేట : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శనగాని రాంబాబుగౌడ్

సూర్యాపేట : బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద మనీ ఆర్వో సిస్టమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి కరుణాకర్, సాజిత్ ఖాన్, రమేష్, రవి, శ్రీను, నిర్వాహకులు ఉయ్యాల లింగయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : పీఎంఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామసర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రయాణికులు, ఆటోవాలాలు, రైతులతో నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువజన సంఘాలు సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, రిటైర్డ్ టీచర్ గిలకత్తుల జానయ్య, పందిరి మాధవరెడ్డి, గుణగంటి శ్రీను, గిలకత్తుల భిక్షం, పందిరి శ్రీనివాసరెడ్డి, గిలకత్తుల ప్రవీణ్, అబ్బగాని మధు, పందిరి రాంగోపాల్‌రెడ్డి, చిత్తలూరి కృష్ణ, రాచమళ్ల సంతోష్, బొడ్డు పీటర్, గిలకత్తుల వెంకటయ్య, తంగెళ్ల గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరేష్ కుటుంబం మృతి బాధాకరం



మృతుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సామేలు

మద్దిరాల : మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేట్నేని జన్నయ్య కుమారుడు నరేష్, కోడలు సుమ, చిన్న మనువడు జస్వీత్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మంగళవారం రెడ్డిగూడెం గ్రామంలో మృతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరేష్ పెద్ద కుమారుడు హార్విక్‌ను దగ్గరకు తీసుకొని ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ బర్పటి ఉపేందర్, రేట్నేని వెంకటయ్య, నల్లాని సోమేశ్వర్‌రావు, తీగల వెంకన్న, దగ్గల మల్లయ్య, వెంకన్న, సందీప్, రమేష్ తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు' విఫలం

నడిగూడెం : నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు కొండా భీమయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెబుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాల వద్ద ఎలాంటి మౌలిక వసతులు లేవని అన్నారు. కంటి వెలుగు పథకం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆయన వెంట ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ కోశాధికారి పాతకొట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్, తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



తిరుమలగిరి : మామిడాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత



అర్వపల్లి : లోయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



నాగారం : మాచిరెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కూరం మణి



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మద్దిరాల : జి.కొత్తపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. మంగళవారం మండలంలోని మామిడాల, వెలిశాల, రాఘవపురం, ఠోక్యానాయక్ తండా, మర్రికుంట తండాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలి, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, సర్పంచ్‌లు కరుణాకర్, ఆకుల వీరయ్య, మహేష్, తహసీల్దార్ రమణారెడ్డి, ఏపీఎం సైదులు, కిష్టునాయక్, లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి సరళ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. మంగళవారం వేల్పుచెర్ల, లోయపల్లి గ్రామాల్లో సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, సర్పంచ్‌లు ఖమ్మంపాటి కరుణాకర్, గుగులోతు మాణిక్యం, ఏపీఎం మల్లేష్, మార్కెట్ డైరెక్టర్లు ఖమ్మంపాటి నరేష్, మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, సంఘబంధం మండల అధ్యక్షురాలు గాదరి జయమ్మ, సీసీలు సుధాకర్, పద్మ, గాదరి వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం పేరబోయినగూడెం, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఈటూరు, ఫణిగిరి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఏఓ గణేష్, ఏపీఎం ఆనంద్, ఏఈఓలు రమ్యతేజ, వసిమా, సర్పంచ్‌లు తీగుళ్ల స్వరూపప్రశాంత్, బోయిని శోభలింగమల్లు, పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, పేరాల సరితయాదగిరి, గట్టు నర్సింహారావు, ఎంపీటీసీలు ఈరేటి స్వప్నఅంజయ్య, జంపాల శోభరాజు, ఉపసర్పంచ్‌లు ఎర్ర నరేష్, వడ్డే మహేష్, రాపాక సోమన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ నాయకులు దోమల బాలమల్లు, దొడ్డి కిరణ్, యాదగిరి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు ఉన్నారు.

నూతనకల్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గాద్దుల రజితలింగరాజు, తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఏపీఎం కర్ణాకర్, మున్నా మల్లయ్య, లింగాల రామచంద్రు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం జి.కొత్తపల్లి గ్రామంలో జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్, చందుపట్ల, ముకుందాపురం, చిన్ననెమిల గ్రామాల్లో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ఏలేటి నారాయణరెడ్డి, మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, ఏపీఎం మైసయ్య, లీగల్‌సెల్ నాయకులు జిలకర్ర చంద్రమౌళి, సర్పంచ్‌లు కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, బొబ్బిలి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించొద్దు

మునగాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహించవద్దని ఎంపీపీ ఎలక బిందు హెచ్చరించారు. మంగళవారం మునగాల మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారులుగా ఉండి మండల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రస్తుత వేసవిలో తాగునీటి ఎద్దడి, విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో మండల అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. రెండవ విడత గొర్రెలు అర్హులకు చేరేలా కృషిచేయాలన్నారు. కాగా ఈ సమావేశానికి పలువురు సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎస్ఐ పి.లోకేష్, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



తుంగతుర్తి: ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



నాగారం : శాంతినగర్ మసీదులో..

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని తహసీల్దార్ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, శ్రీనివాస్, ముస్లింలు మౌలాన అబ్దుల్ అహద్, ఎండీ నజీరోద్దీన్, మాజీద్, ఉస్మాన్, సైదా, అన్వర్, బాష, బాబాషర్ఫుద్దీన్, ఆయా గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

నాగారం : రంజన్ పండుగను పురస్కరించుకొని శాంతినగర్ గ్రామంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో బీఆర్ఎస్ మండల నాయకులు మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఈదుల కిరణ్, పొదిల రమేష్‌గౌడ్, కూరం వెంకన్న, సర్పంచ్ ఎస్‌కే.నాగుల్‌మీరా, ఉప సర్పంచ్ పొదిల శ్రీను, మౌలానా, సయ్యద్, హుస్సేన్, బడేసాబ్, జానీ, యాకూబ్ పాల్గొన్నారు.

నేడు ముస్లింలకు దుస్తుల పంపిణీ

మద్దిరాల : రంజాన్ పురస్కరించుకొని ముస్లింలకు ప్రభుత్వం నుంచి మంజూరైన దుస్తులను బుధవారం మండల కేంద్రంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ మంగళవారం తెలిపారు. అలాగే బుధవారం సాయంత్రం 6గంటలకు పోలుమల్లలోని మసీదులో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళులు



లోయపల్లిలో మృతుడికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

అర్వపల్లి : మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్యాల సైదులు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, నాణ్యతండా సర్పంచ్ మాణిక్యం, లోయపల్లి ఉపసర్పంచ్ వీరస్వామి ఉన్నారు.

కాసర్లపహాడ్‌లో పరామర్శ..

కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీజేపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు నల్లు దుష్యంత్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఇటీవల మరణించారు. దీంతో మంగళవారం మృతుడి కుటుంబీకులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మృతుడికి నివాళి

నూతనకల్ : ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన రావుల దామోదర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం ఎంపీటీసీ గాద్దుల రజితలింగరాజు 50కేజీల బియ్యాన్ని అందజేశారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాద్దుల అవిలయ్య, ఇరుగు అంజయ్య, అనిల్, అబ్బాస్, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చివ్వెంల : వల్లభాపురం గ్రామానికి చెందిన మోగదాల ఉషయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ పరామర్శించారు. మృతుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోగదాల లక్ష్మణ్ గౌడ్, తుల్జారావుపేట సర్పంచ్ దొంగరి కోటేశ్వర్‌రావు, మొగదాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి



బీరువాతో దాత, ఉపాధ్యాయులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు కోరారు. అర్వపల్లిలోని సాయిబృందావనం హోటల్ యజమాని తండు శివగౌడ్-రేణుక దంపతులు మంగళవారం పాఠశాలలోని గ్రంథాలయానికి బీరువా, ఇతర సామగ్రిని బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.సుగుణ, జి.ఇందిర, సీహెచ్. వెంకటేశ్వర్లు, జి.మంజుల, వై.మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం

మునగాల : స్థానిక శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో అభివృద్ధి పనులకు మండల కేంద్రానికి చెందిన అలుగుబెల్లి అనంతమ్మ తన భర్త నారాయణరెడ్డి జ్ఞాపకార్థం రూ.1,02,600 విరాళాన్ని మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.